పత్రికా ప్రకటన

తేదీ: 31-05-2026

ఇటీవల కొన్ని మీడియా సంస్థలు మరియు సోషల్ మీడియా వేదికలలో కూకట్ పల్లి శివార్లలోని ఈదులకుంట చెరువు భూముల వ్యవహారానికి సంబంధించి BRS పార్టీ MLC యొక్క హస్తం ఉందని, "కె. నవీన్ కుమార్" కు సంబంధించిన సంస్థ కు సంబంధం ఉందని చెప్తూ వార్తలు ప్రసారం చేస్తున్నారు. ఇదే విషయం నా దృష్టికి కూడా వచ్చింది. అయితే ఈ ఆరోపణలు, ప్రచారం సత్య దూరం.. ఈదుల కుంట వ్యవహారం లో వ్యక్తిగతంగా నాకు, నా సంస్థలకు, నా కుటుంబానికి ఏ మాత్రం సంబంధం లేదు .

వార్తల్లో పేర్కొన్న కె. నవీన్ కుమార్ అనే వ్యక్తి  ఎవరో నాకు తెలియదు.  కేవలం పేరు లో ఉన్న సారూప్యతను ఆధారంగా చేసుకుని నన్ను ఈ వ్యవహారంతో ముడిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయం గా నాపై బురద జల్లే ప్రయత్నంగా ఇది కనపడుతోంది. వాస్తవాలను నిర్ధారించకుండా, ఆధారాలు లేకుండా నా పేరును ఈ వివాదంలోకి లాగడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడుతున్నాయి. పెద్ద పదవులు లో ఉన్నవారు కూడా కొందరు వాస్తవాలు తెలుసుకోకుండా.. నిజానిజాలు నిర్ధారించుకోకుండా నా పేరును ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదు. నా పై ఈదుల కుంట వ్యవహారం లో ఆరోపణలు చేస్తున్నవారు, వార్తలు ప్రసారం చేసిన సంబంధిత మీడియా సంస్థలు వెంటనే వాస్తవాలను పరిశీలించి తమ కథనాలను సరిదిద్దాలని కోరుతున్నాను.

నా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం కొనసాగించిన పక్షంలో సంబంధిత వ్యక్తులు, మీడియా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని స్పష్టం చేస్తున్నాను. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని.. వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,

31/5

కుర్మయ్య గారి నవీన్ కుమార్, ఎమ్మెల్సీ,